క్లుప్తంగా

నేడు శేరిలింగోటంలో వైద్య శిబిరం

చండూరు: మండల పరిధిలోని శేరిలింగోటం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చండూర్ ఆధ్వర్యం లో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, సెక్రటరీ నీలకంఠం శేఖర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ప్రాణాయామం, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌తో పాటు గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

ఈకేవైసీ శాతం పెంచాలి

గట్టుప్పల్ (చండూరు): గట్టుప్పల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రేషన్ కార్డులున్న వారు ఈకేవైసీ చేయించుకునేలా డీలర్లు చొరవ చూపాలని తహసీల్దార్ రాములు సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గట్టుప్పల్ మండలంలో ఈకేవైసీ చేయించుకున్న వారి శాతం తక్కువగా ఉందని అన్నారు. సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మునుకుంట్ల అమృత, ఖమ్మం సంతోష్, నరేందర్, వెంకన్న, వెంకట్, సరోజ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా యాదగిరి

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ గ్రామంలో గల శ్రీనీలకంఠ రామస్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన రాపోలు యాదగిరి శనివారం ఎన్నికయ్యారు. ఆయనతో పాటు కమిటీ సభ్యులుగా చిట్యాల రంగారెడ్డి, బుడిగ నర్సింహయాదవ్, మోర నరసింహముదిరాజ్, జిల్లా యాదయ్య, అంజయ్యను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, సభ్యుల చేత దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ సర్పంచ్ చిట్యాల నవీతాయాదగిరిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాందాసు శ్రీనివాస్, వాయిల్ల సోమయ్య, బోయిని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ



చిట్యాల: పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల: బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం చిట్యాలలో నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు మాస శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకన్నగౌడ్, జయరపు రామకృష్ణ, గంజి గోవర్ధన్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

నల్లగొండటౌన్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు జనవరి, ఫిబ్రవరి నెల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. ఈ మేరకు శనివారం ఆయన అంగన్‌వాడీలతో కలిసి నల్లగొండ కలెక్టరేట్‌లో జిల్లా ప్రాజెక్టు సీనియర్ అసిస్టెంట్ బాసిత్‌కి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కూరగాయల బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని, సెంటర్ల అద్దెలు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి. సరిత, రాజేశ్వరి, పూలమ్మ, సంధ్య నాగమణి ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

నకిరేకల్: స్కూల్ ఫీజుల వసూలుకు సంబంధించి ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎంఈఓ ఎం. నాగయ్య అన్నారు. శనివారం ఆయన నకిరేకల్‌లోని శ్రీచైతన్య పాఠశాల సందర్శించి ఫీజుల వసూలు విషయమై పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. విద్యార్థులను నేరుగా ఫీజుల గురించి అడగరాదని, వారి తల్లిదండ్రులతో మాత్రమే మాట్లాడాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీపై కేసు నమోదు చేయాలి

నల్లగొండటౌన్: జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిళా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఏజెన్సీ నిర్వాహకుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని మాలల హక్కుల సంఘం రాష్ట్ర నాయకుడు గోలి సైదులు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గుర మహిళా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆయన పరామర్శించి మాట్లాడారు. సరైన వేతనాలు ఇవ్వడం లేదని, పీఎఫ్ విషయంలో అన్యాయం జరుగుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విన్నవించారని కోపంతో వారిని విధుల్లో నుంచి తొలగించారు. కులం పేరుతో దూషించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేశారని అన్నారు. కార్యక్రమంలో తెలుగమ్మ యాదగిరి, కొత్తపల్లి అశోక్, మురళి, గండమల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్య ప్రతినిధి జాతీయ మహాసభలు

- హాజరైన యోగా గురువు స్వామి రాందేవ్ బాబా



రాందేవ్‌బాబాకు స్వాగతం పలుకుతున్న ఆర్యసమాజ్ అధ్యక్షుడు బోయినపల్లి కృష్ణారెడ్డి



ఆర్యసమాజ్ మందిరంలో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆర్య సమాజ్ శాఖల్లి, మహర్షి దయానంద సరస్వతి ద్విశత జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఆర్య ప్రతినిధి జాతీయ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు యోగా గురువు రాందేవ్ బాబా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేదాల్లో జీవిత సత్యం దాగి ఉందన్నారు. సనాతన ఒక్కటే జీవితం కాదని, దృఢ సంకల్పం ఉండాలన్నారు. తాను గురుకులంలో చదివి విద్యనభ్యసించినట్లు పేర్కొన్నారు. పతంజలి సంస్థ ద్వారా తాను వ్యాపారం చేయడం లేదని భారతీయులకు ఉపకారం చేస్తున్నట్లు తెలిపారు. వ్యాపారంలో వచ్చిన ఆదాయం భారత శిక్షణ బోర్డు ద్వారా ఏర్పాటు చేసిన గురుకుల విద్యకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో దయానందుడు కలలు కన్న రామరాజ్యం రాబోతుందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో ఐదుమంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నల్లగొండ ఆర్యసమాజ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్య ప్రతినిధి సభ జాతీయ అధ్యక్షుడు స్వామి ఆర్యవేశ్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు ప్రొఫెసర్ విఠలరావు, సెక్రటరీ హరికిషన్ వేదాలంకార్, ఆచార్య డాక్టర్ సుమేధాజీ, ఆచార్య డాక్టర్ సూర్యదేవీజీ, పండిట్ మాయా ప్రకాష్‌త్యాగి, స్వామి ప్రణవానంద సరస్వతి, నల్లగొండ ఆర్య సమాజ అధ్యక్షుడు బోయనపల్లి క్రిష్ణారెడ్డి, సెక్రటరీ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఉత్సవాలు

మూడు రోజుల పాటు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజంలో జరిగిన ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి. చివరి రోజు ఉదయం 11.30 నుంచి 2 గంటల వరకు ముగింపు కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో స్వామి ప్రణవానందజీ, మాయా ప్రకాష్ త్యాగి సందేశాలు ఇవ్వనున్నారు.



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న బాలబాలికలతో స్వామి రాందేవ్‌బాబా



యోగా విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



హాజరైన మాజీ డీఎస్పీ నళిని (చివరన)

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలని ర్యాలీ



కేతేపల్లి: కొర్లపహాడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కేతేపల్లి: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేతేపల్లి మండలంలోని పలు గ్రామాలలో శనివారం వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. ఆదివారం 0-5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాలిగౌరారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ పీహెచ్‌సీ పరిధిలో 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేయనున్నట్టు మండల వైద్యాధికారి డాక్టర్ దీపక్ తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. మండల పరిధిలో 4544 మంది చిన్నారులను గుర్తించామని, అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, పాఠశాలల్లో మొత్తం 25 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని వారికి సోమవారం ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు.

శ్రీకృష్ణవేణి పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: పట్టణంలోని శ్రీకృష్ణవేణి ఇంగ్లిష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం స్థానిక మినీ స్టేడియంలో శనివారం రాత్రి జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై. యశ్వంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎంఈఓ నాగయ్య, పాఠశాల డైరెక్టర్ వై. నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, కౌన్సిలర్లు గాజుల సుకన్య, కొండ శ్రీను, పోతుల సునీత రవి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషిచేస్తా

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్



వృద్ధాశ్రమంలో అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నకిరేకల్: రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషిచేస్తానని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ శివారులో లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో తన ఎంపీ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన అదనపు గదులను శనివారం బడుగుల లింగయ్యయాదవ్ ప్రారంభించి మాట్లాడారు. నకిరేకల్ ప్రాంతంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధుల కోసం వృద్ధాశ్రమాన్ని నిర్మించి సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. ఈ ఆశ్రమ కోసం తన వంతు చేయూతనందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా గదుల నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బొల్లం కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ శివప్రసాద్, పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ మోహన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పుల్లా వెంకరమణ, ప్రతినిధులు తక్కెళ్లపల్లి ప్రభాకర్‌రావు, కందాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్ పుట్టినరోజు వేడుకలు



మర్రిగూడ: బూర నర్సయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మునుగోడు: భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన అభిమానులు కేక్ కట్ చేశారు. అనంతరం వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా బూర నర్సయ్యగౌడ్ భారీ మెజార్టీతో గెలవాలని శివరామక్షేత్రాలయంలో ఉజ్వల రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పాలకూరి నర్సింహగౌడ్, మాదగోని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌ను శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్రిగూడ మండల బీజేపీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, గ్యార గోపాల్, బోయపల్లి రాజుగౌడ్, రావుల వెంకన్న, కుక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు



మాట్లాడుతున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం: కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయిని అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్నారు. శనివారం ఆయన శాలిగౌరారం మండల కేంద్రంలో ఓ శుభకార్యానికి హాజరై మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తుంగతుర్తి నియోజకవర్గంలో 95వేల ఎకరాలకు సాగునీరందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన స్వల్ప పొరపాటును పెద్దదిగా చూపుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదన్నారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరమన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశించి ఆరోపించారు. రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు కల్లూరి నాగరాజు, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, నాయకులు కల్లూరి సతీష్, కట్ల వెంకట్‌రెడ్డి, గుజలాల్ శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దుద్దిళ్ల శ్రీపాదరావుకు ఘన నివాళి



మర్రిగూడ: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ తదితరులు



కట్టంగూర్: శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ తదితరులు

చండూర్: మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం చండూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జెడ్పీటీసీ బి. వెంకటేశం గౌడ్ తదితరులు శ్రీపాదరావు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ రాంమోహన్, గోవర్ధన్, సుధాకర్, పాడిదేటి శేఖర్, పి. శాంతి ఉన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను శనివారం మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి. చినమునయ్య, సూపరింటెండెంట్ యాకుబ్, ఎంపీఓ బండారు దేవరాజ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి శనివారం ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్: ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా స్థానిక ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఉన్నాయి ఆదిత్య సంస్థల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



చిట్యాల: పిట్టంపల్లి యూపీఎస్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



నకిరేకల్: బాబాసాహెబ్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో..

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో, బొంగోనిచెర్వు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కొండకింది అంజిరెడ్డి, హెచ్‌ఎంలు పంతంగి కరుణాకర్‌గౌడ్, కె. దనలక్ష్మి, సైదానాయక్, ఉపాధ్యాయులు జయంతిమాల, పుష్పలత, సీఆర్‌పీ జయశాంత, అంగన్‌వాడీ టీచర్లు పరమేశ్వరి, పావని, సంపూర్ణ పాల్గొన్నారు.

బాబాసాహెబ్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో..

నకిరేకల్: మండలంలోని బాబాసాహెబ్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీవాణి, ఉపాధ్యాయురాలు పారిజాత పాల్గొన్నారు.

కురుమర్తి ప్రాథమిక పాఠశాలలో..

కట్టంగూర్: మండల పరిధిలోని కురుమర్తి ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం బోయినపల్లి రమణాచార్యులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూనెరెడ్డి నర్సిరెడ్డి, పులిమామిడి శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు అనూరాధ, అచ్చమ్మ తదితరులు ఉన్నారు.

కొర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో..

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోట వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేతేపల్లి: కొర్లపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..



కట్టంగూర్: కురుమర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..

విద్యార్థుల్లో సాహిత్యాభివృద్ధిని పెంపొందించాలి

నల్లగొండరూరల్: విద్యార్థుల్లో సాహిత్యాభివృద్ధిని పెంపొందించాలని బాల సాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం తాను రాసిన సాహిత్య కథల పుస్తకాలను నల్లగొండ మండలం లోని కంచనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు కథలు, పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, అధ్యాపకులు వెంకన్న, అలీ, సత్తిరెడ్డి, జానయ్య, విమల, అరుణ పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణ కమిటీ ఎన్నిక

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తిలో 500 సంవత్సరాల నాటి పురాతన శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయం పునఃనిర్మాణ కమిటీని శనివారం ఆలయ ఆవరణలో ఎన్నుకున్నారు. ఆలయ అధ్యక్షుడిగా ఏలే శ్యాం ఆమోష్, గౌరవ సలహాదారుడిగా ఉప్పల రవీందర్, అధ్యక్షుడిగా ఏర్పుల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా మోర రాములు, కార్యదర్శిగా నీలకంఠం నరేష్, కోశాధికారులుగా నారాయణ మధుసూదన్‌గుప్త, కమిటీ సభ్యులుగా తెల్కూరి సైదులు, ఏర్పుల కృష్ణ, సిలివేరు నర్సింహ, ఏర్పుల వెంకన్న, జక్కలి వీరమల్లు, కుర్ర సత్తయ్య, మైల సత్తయ్య, మల్లె హరీష్‌రెడ్డి, సొగర నాగరాజు, గుండెబోయిన నర్సింహ ఎన్నికయ్యారు. ఆలయానికి స్థలదాతలుగా ఏర్పుల పెదనర్సింహ, ఏర్పుల చిననర్సింహ ఉన్నారు.

గృహజ్యోతి బిల్లుల అందజేత

నకిరేకల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన జీరో కరెంట్ బిల్లులను నకిరేకల్ మండలం మధురాం గ్రామంలో శనివారం స్థానిక ఎంపీటీసీ దాసరి వీరాస్వామిరెడ్డి, మాజీ సర్పంచ్ పలికేటి స్వప్నాలింగస్వామిగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో జేఎల్ఎం కొల్లు వెంకన్న, నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నల్లగొండక్రైం: మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ ట్రాఫిక్ సీఐ దానియేల్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందిని శనివారం నల్లగొండ కోర్టులో హాజరుపర్చగా జడ్జి వారికి రూ.25,500 జరిమానా, జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తామన్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

చండూరు: ఉత్తీర్ణత శాతం పెంచాలనే ఉద్దేశంతో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం లేదని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ద గణేష్ ఆరోపించారు. శనివారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడారు.. ప్రతిరోజు ఉదయం 8:30 నుంచి 9:30 వరకు, సాయంత్రం 4:45 నుంచి 5:45 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సి ఉన్నా.. చండూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవరి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా నిర్వహించలేదన్నారు. ఓ వైపు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని విద్యాశాఖ అధికారులు కృషిచేస్తుంటే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్యను సంప్రదించగా.. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యాశాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

నకిరేకల్: మండలంలోని మండలాపురం గ్రామ మాజీ సర్పంచ్ పోడిచేటి లక్ష్మయ్యగౌడ్ ఇటీవల మృతిచెందారు. శనివారం టీపీసీసీ నేత డైద రవీందర్ మండలాపురం గ్రామానికి వెళ్లి లక్ష్మయ్యగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట కొత్తపల్లి సైదులు, బండ వెంకటరెడ్డి, అంజయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

ఎన్జీ కళాశాలలో 'క్యాంపస్ క్లీనింగ్'

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఎన్జీ కళాశాల) నందు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాలలోని పార్కింగ్, గ్రంథాలయం వెనుక వైపు ఉన్న చెత్త, కంపచెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ ఈ. యాదగిరిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కారం మల్లేష్, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి గురుకుల ఉద్యోగాలు



నకిరేకల్: రఘుకుమార్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



జక్కుల నగేష్



కట్ల వెంకటేష్



సరిత



సైదులు



సునీత



శ్రీనివాస్

చండూర్: మండలంలోని రేగట్టే గ్రామానికి చెందిన జక్కుల నగేష్ గురుకుల జూనియర్ లెక్చరర్(ఫిజిక్స్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. పోచంగూడెం గ్రామానికి కట్ల వెంకటేష్ గురుకుల పాఠశాలలో టీజీటీ తెలుగు టీచర్ ఉద్యోగం సాధించారు.

కేతేపల్లి వాసికి..

కేతేపల్లి: మండల కేంద్రానికి చెందిన శ్రీపాది సరిత గురుకుల జూనియర్ లెక్చరర్(ఎకనామిక్స్) ఉద్యోగానికి ఎంపికైంది. ప్రస్తుతం ఆమె సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం గురుకుల పాఠశాలలో టీజీటీగా పనిచేస్తోంది. తన భర్త నాగయ్య సహకారం వల్లే ఈ ఉద్యోగం సాధించినట్లు ఆమె పేర్కొన్నారు.

నాంపల్లి మండల వాసులకు..

నాంపల్లి: మండల కేంద్రానికి చెందిన గాదెపాక సైదులు టీజీటీ(ఫిజిక్స్), నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన బుషిపాక సునీత గురుకుల డిగ్రీ, జూనియర్ లెక్చరర్(ఫిజిక్స్) ఉద్యోగాలకు, అదే గ్రామానికి చెందిన గొల్లబోయిన శ్రీనివాస్ టీజీటీ(జనరల్ సైన్స్, బయోసైన్స్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

సన్మానం

నకిరేకల్: గురుకుల జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన నకిరేకల్ మండలం నెల్లిబండకు చెందిన కొత్తపల్లి రఘుకుమార్‌ను బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బుడిగె సైదులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి



వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ రవి

నల్లగొండ రూరల్: పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలని నల్లగొండ ఆర్డీఓ రవి అన్నారు. శనివారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల నుంచి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు అమర్‌నాథ్‌రెడ్డి, గౌస్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.